విశాలాంధ్ర కృష్ణా జిల్లా

సీపీఐకి కొల్లి మాధురి రూ.10,116 విరాళం

విశాలాంధ్ర-గన్నవరం : సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అల్లుడు కొల్లి రవికుమార్ 10వ వర్థంతి సందర్భంగా కొల్లి రవికుమార్ భార్య, పెద్దు వాసుదేవరవు కుమార్తె కొల్లి మాధురి, మనవరాలు రాగ హర్షిత, మనవడు కుశ సత్య రాఘవేంద్రరావు, పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గన్నవరం సీపీఐ పార్టీకి రూ.10,116 పెద్దు వాసుదేవరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరరావు, ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు పెద్దు వెంకటరత్నం, సీపీఐ గన్నవరం కార్యవర్గ సభ్యులు శనగల సుబ్బారెడ్డి, బండారు లక్ష్మయ్య, కాట్రగడ్డ రామచంద్ర జోషి, గొంది శోభనాచాలపతిరావు, మంచికంటి సాంబయ్య, కట్టవరపు విజయరావు, పెద్దు నిర్మల, సీహెచ్ వెంకటేశ్వరరావు, రిటర్డ్ అధ్యాపకులు మద్దుకురి విజయ కుమార్, స్వర్ణకుమారి, ఎలినేని రాఘురావు, ఎన్ శంకరవు, వై నాగరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

మంత్రి జోగిని కలిసిన డీఎస్పీ మాధవరెడ్డి

విశాలాంధ్ర-పెడన: ఇటీవల పోలీస్ శాఖలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా మచిలీపట్నం నూతన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా నిన్న పదవీ బాధ్యతలు స్వీకరించిన మాధవరెడ్డి గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ని పెడన పట్టణంలోని వారి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్ నూతన డిఎస్పి కి శుభాకాంక్షలు తెలియజేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవలో కొనసాగాలని అభి లాషించారు. యువ నాయకుడు జోగి రాజీవ్ కూడా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులను నాయకులను డిఎస్పి కి పరిచయం చేయగా వారందరికీ అభివాదం చేశారు

ఈ ప్రభుత్వంలో రైతులు దగా.. : కొనకళ్ల

విశాలాంధ్ర-మచిలీపట్నం : రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వానికి పుట్టగతులు ఉన్నవని గత్తులు ఉండవని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. గురువారం నారాయణ రావు ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గం ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా, పెడన నియోజవర్గ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వారికి తగిన పరిహారం ఇవ్వాలని కోరుకుంటూ కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజుల క్రితం అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను పట్టించుకోవటానికి ఈ ఈ జగన్మోహన్ రెడ్డికి మరియు మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు తీరక లేకపోయిందని ఏద్దేవ చేశారు. ఈ కార్యమంలో ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గోపు సత్యనారాయణ ,వల్లూరు పల్లి గణేష్ ,మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, పార్లమెంటరీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, ముల్లపూడి రమేష్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గూడూరు : మండలంలోని రామానుజ ఉత్తర్లపల్లి గ్రామంలో ఇటీవల చోరగుడి పెద్ద యేసుబు ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ చోరగుడి పెద్ద యేసుబు కుటుంబానికి రూ.5 వేలు, బియ్యం కట్టను అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, పార్టీ నాయకులు గోపి నాగబాబు, బొర్రా శ్రీనివాసరావు, పోతుల రాము, పాలగాని సిద్దు, మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు,

ఆటపాటలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-ఘంటసాల : విద్యార్థులకు ఆటపాటలతోనే మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతే పల్లి దాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొడాలి శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరం ను గ్రంథాలయ అధికారి ఎం. సుబ్బారావు అధ్యక్షతన ఆయన ప్రారంభించారు. దీనిలో భాగంగా విద్యార్థుల చేత కథల పుస్తకములు చదివించడం, కథలు చెప్పించడం జరిగింది అనంతరం సీనియర్స్, జూనియర్స్ విద్యార్థులకు గన్ని బాగ్ ఆటల పోటీలను నిర్వహించడం జరిగినది.

విద్యాహక్కు చట్టం అమలుకు చర్యలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డా.అపరాజితాసింగ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్ర అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి విద్యావ్యవస్థ, నాడు నేడు, ధాన్యం, మొక్కజొన్న సేకరణ, రీ సర్వే, పేదలందరికీ ఇళ్లు, ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరూ బడిలో చేరి చదువుకోవాలని ఏ ఒక్కరు డ్రాప్ అవుట్‌గా మిగిలి ఉండరాదని, జిల్లాస్థాయి నుండి గ్రామ సచివాలయ స్థాయి వరకు సంపూర్ణ పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో 3 లేదా 4 రోజులు కచ్చితంగా పర్యటించాలని అప్పుడే అక్కడి సమస్యలు తెలుసుకోవడం వాటి పరిష్కారానికి మార్గం సుగమమవుతుందన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, డిఎల్‌డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తహసీల్దార్లు తదితర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

భూరక్ష సర్వే రాళ్లు పాతే ప్రక్రియను పూర్తి చేయాలి

జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాలలో భూరక్ష సర్వే రాళ్లను పాతే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ లతో కలసి పాల్గొన్నారు. రెండవ దశ గ్రౌండ్ ట్రూతింగ్ ప్రగతి, భూరక్ష సర్వే రాళ్లు పాతడం, భూహక్కు పత్రాల పంపిణీ ప్రగతిపై ఆయన సమీక్షించారు. జిల్లాలో రెండవ దశ గ్రౌండ్ ట్రూతింగ్ వంద శాతం పూర్తిచేశామని తెలుపుతూ రీసర్వే పూర్తయిన గ్రామాలలో కోర్టు వివాదాలు, అసైన్డ్ భూముల వారసత్వ సమస్యలు తలెత్తిన వాటికి భూరక్ష పత్రాలు పంపిణీ పెండింగ్లో ఉన్నట్లు సీసీఎల్ఏ కమిషనర్ కు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వంద గ్రామాలలో భూరక్ష సర్వే రాళ్లు పాతడం లక్ష్యం కాగా, 63 గ్రామాలలో సర్వే రాళ్లను పాతడం పూర్తయ్యిందని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, సర్వే ఏడీ గోపాల్ రాజా, కలెక్టరేట్ తహసీల్దార్ ఎం.హరనాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎన్నో విద్యా కుసుమాలు ఈ ఏడాది పరిమళించాయిని, పదోతరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి అనేకమంది విద్యార్థులకు ప్రేరణగా నిలిచారని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రశంసించారు. గురువారం సాయంత్రం కృష్ణాజిల్లా కలెక్టర్ ఛాంబర్ వద్దకు జిల్లా విద్యాశాఖధికారిణి తాహెరా సుల్తానా పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇరువురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కలెక్టర్ వద్ద తీసుకువెళ్లారు. అవనిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుల ప్రేమ్ సాయి(592/600) బాగిశెట్టి కావ్యశ్రీ (586/600)లను ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల లంకా శ్రీనివాసరావు, బావిశెట్టి లక్ష్మణరావులు పాల్గొన్నారు.

సీపీఐ గుడివాడ నియోజవర్గ కార్యదర్శిగా గూడపాటి ప్రకాష్‌బాబు

గూడపాటి, చింతలూరి, దుంపల

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజవర్గ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య, సహాయకార్యదర్శి ప్రసాద్ తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ నియోజవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కార్యదర్శిగా గూడపాటి ప్రకాష్‌బాబు, సహాయకార్యదర్శులుగా చింతలూరి సత్యనారాయణ, దుంపల వెంటకనరసింహారావు, కార్యవర్గ సభ్యులుగా కొఠారి రమణ, గుడిపూడి బాబురావు, పలగాని రంగారావు, వి.నాగరాజు, మేడేపల్లి పద్మారావు, మేకాల గణపతి, మల్లీ బోయిన సత్యనారాయణ, పాలకొండ బాపనయ్య తెలిపారు. కమిటీ సభ్యులు సీపీఐ బలోపేతనికి కృషి చేయాలన్నారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకలు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సభా ప్రాంగణం పరిశీలన

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోర్టు శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో గురువారం 4వ డివిజన్లో నీ స్కాట్ గ్రౌండ్ లో జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోర్ర విటల్‌రావు, కార్పొరేటర్లు, అధికారులు, వైసీపీ శ్రేణులు తదితరులు పర్యవేక్షించారు.

ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-గుడివాడ : తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో స్టార్ ఫార్మసీ వితరణతో ల్యాబ్ టెక్నీషియన్లు సుమారు 150మందికి పరీక్షలు నిర్వహించినట్లు తారకరామా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్ఆలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం, దాసరి సురేష్, సాయిసుబ్రహ్మణ్యం, బ్రహ్మయ్య, సీతారామస్వామి, మోహన్‌రావు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

మా రహదారి దుస్థితి పట్టించుకోండి

ఎమ్మెల్యే కైలే అనిల్‌ను నిలదీసిన దళితవాడ వాసులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం మంత్రిపాలెం శివారు సూరసాని దళితవాడ (ఎస్ఎస్ ఎంపల్లె) రహదారి దుస్థితిపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మొవ్వ నుంచి మొవ్వపాలెం వెళ్లే రహదారిలో గంగానమ్మ గుడి ప్రాంతంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌తో మొరపెట్టుకున్నారు. మొవ్వపాలెంలో ఆరో ప్లాంట్ ప్రారంభోత్సవానికి వస్తున్నారని తెలుసుకొన్న ఆ దళితవాడవాసులు ట్రాక్టర్‌పై ఎండని సైతం లెక్కచేయకుండా తరలివచ్చారు. సమావేశం వద్ద ఏ విధమైన గొడవలు జరగరాదనే ఉద్దేశంతో అధికారులు, గ్రామస్తులు కొందరు వారిని ఊరి బయట ఆయనతో మాట్లాడమని సలహా ఇచ్చారు. దీంతో వారు మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆయన కోసం నిరీక్షించిరాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రారంభోత్సవానికి వస్తుండగా మార్గమధ్యంలో ఆపి తమ గోడు వెళ్ళబోసుకొన్నారు. 2009వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఎమ్మెల్యేగా విజయం సాధించిన డి.వై.దాసు హయాంలో మంత్రిపాలం ప్రధాన రహదారి దగ్గర నుంచి1.6 కిలోమీటర్ల దూరంలో గల సూరసాని వారి పల్లె రబ్బీష్ రహదారిని తారు రోడ్డుగాఅభివృద్ధి చేశారని, అప్పటి నుంచి ఏ ప్రజా ప్రతినిధి తమ రోడ్డు వంక చూడలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పంటకాలవ పక్కనే ఉన్న ఆ రహదారి శిథిలావస్థకు చేరి సంవత్సరాలు దాటినా పట్టించుకున్న నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. 200 కుటుంబాలు గలతమ గ్రామంలోకి అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితిని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకటి రెండు సార్లు వచ్చిని ఆ వాహనం సాంకేతిక లోపాలు ఏర్పడ్డాయని దీనితో వాళ్లు ప్రధాన రహదారిపై వాహనాలు నుంచి రోగులను, గర్భిణీలను కానీ అక్కడికే తీసుకురమ్మని పేర్కొంటున్నారని వారు ఆయన దృష్టికి తెచ్చారు. మా పల్లె నుంచి ప్రజలు తమ అవసరాలకు సైతం బయటికి రాలేని పరిస్థితిగా ఉందని వాపోయారు. ఆ రహదారి వేసిన ఐదు సంవత్సరాలకే శిథిలావస్థకు చేరిందని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అటు అధికారులు కానీ ఇటు ప్రజాప్రతితులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని స్పష్టం చేశారు. మా పల్లెకు రహదారి సౌకర్యం కానీ, మంచినీటి సౌకర్యం కానీ, డ్రైనేజీ సౌకర్యం గాని లేక పడదాన్ని పాట్లు పడుతున్నామని ఇప్పటికైనా దీనిపై దృష్టి సారించి ఈ రహదారి అభివృద్ధి పరచాలని ఆయనను కోరారు. దీనిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ ఈ రహదారికి నిధులు మంజూరై ఉన్నాయని, ఈనెల 14వ తేదీన ఆదివారం శంకుస్థాపన చేస్తానని ఇచ్చిన హామీ ఇచ్చినట్టు సమాచారం.

రాజశ్యామల మహాయజ్ఞం ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈనెల 12వ తేది నుండి 17వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చండీ, రుద్ర, రాజ శ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం సందర్భంగా అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్స్, మంచినీటి కౌంటర్ల ఏర్పాట్లును పరిశీలించారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రధాన, అంతర్గత రోడ్లలో పారిశుధ్య నిర్వహణ విధానం సైడ్ డ్రెయిన్లలో మురుగునీటి పారుదల విదానాన్ని పర్యవేక్షించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు తగిన విధంగా ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు రోజుల పాటు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మహా యజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా శానిటేషన్‌పై ఎలాంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని స్టేడియం, స్టేడియం పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ నిర్వహించాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖలు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ ఎం.శ్యామల, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, యూసీడీ పీవో శకుంతల, జోనల్ కమిషనర్-2 యు.సృజన, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలాజీ, ఈఈ శ్రీనివాసు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు తుంగల సుమతీ అధ్యక్షతన కార్యాలయ సభా మందిరంలో జరుగుతుందని ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఓ అతాహుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచ్ లు, గ్రామ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని గైహాజరైన అధికారులపై చర్యలు తీసుకునేందుకు ఉన్నత అధికారులకు పిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. సమావేశానికి హాజరైయ్యే అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు.

చదువంటే మాకు ఇష్టం

విశాలాంధ్ర-అవనిగడ్డ : వేసవి శిక్షణా శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొంటున్నారు. గ్రేడ్ 1 గ్రంథాలయ అధికారి ప్రభుదాసు ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు గురువారం ఉపాధ్యాయులు విద్యార్థులకు కథలు చెప్పడం, చదివించడం, పుస్తక పఠనం, డ్యాన్స్, తెలుగు పద్యాలు, పాటలు పాడటం, చిత్రలేఖనం నేర్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా చిత్రలేఖనం సి.హెచ్ వినుకొండ నేర్పించగా వి బాలు, కె నాగరాజులు తదితరులు పాల్గొన్నారు. గుడిసె విష్ణు ప్రసాద్, ఉపాధ్యాయులు యు తిరుమల రావు, ఎమ్. శ్రీనివాసరావు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం విద్యార్థులకు చదరంగంలో మెలుకువులను నేర్పించారు. క్రీడారంగంలో చదరంగానికి ఉన్న ప్రాధాన్యతను శిక్షకుడు జానీ తెలియజేశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చదరంగంలో విజేతలకు ఉండే గుర్తింపును విపులీకరించారు. తెలుగు గ్రామర్, అక్షరమాల, పద్య పఠనంపై తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షుడు తోట ఉమా మహేశ్వర రావు సూచించారు. గ్రంథాలయాధికారిణి పద్మావతి పర్యవేక్షించారు.

ఇంగ్లీషు ఇష్టంగా నేర్చుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు: ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జనాభా మాట్లాడే ఆంగ్ల భాషను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నేర్చుకోవాలని ఆంగ్ల భాషోపాధ్యాయ సంఘ కన్వీనర్ రామ్ ప్రదీప్ సూచించారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులలో స్పోకెన్ ఇంగ్లీషు ప్రాధాన్యతను రాంప్రదీప్ వివరించారు. ఇంగ్లీషులో మాట్లాడడం, గ్లామర్ పై పట్టు సాధించడంలో సులభతర విధానాలను వివరించారు. జెవివి జిల్లా కార్యదర్శి గంగాధర్ తిరువూరు పట్టణ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పాపారావు ,సుదర్శన్ పాల్గొన్నారు.

కోర్టు ప్రకటన

In the District Consumar Commission -II Krishna At Vijayawada C.C No: 57/2023

బిట్వీన్ :-

మోటూరు రామయ్య ....ఫిర్యాదిదారుడు

మరియు

టయోటా కిర్లోస్కర్ మోటర్స్ ప్రవేట్ మరియు లిమిటెడ్ మరియు ఇతరులు.....ఎదురుపార్టీలు

టు,

2వ ఎదిరి పార్టీ :

రాధా మాధవ్‌కార్స్ ప్రవేట్ లిమిటెడ్, (ఏజెంట్),రిజిష్టరు ఆఫీసు,1-5-110 , జాతీయ రహదారి-5, ఆంధ్ర సీడ్ కార్పోరేషన్ లిమిటెడ్,ప్రక్కన ప్రసాదంపాడు, కృష్ణా జిల్లా-521108

పై నెంబరు గల కన్జ్యూమర్ కేసులో 2వ ఎదిరి పార్టీఅయిన మీ హాజరు నిమిత్తం ది.15-06-2023 న కు వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదిన 2వ ఎదిరిపార్టీ అయిన మీకు ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల మీరు గాని, మీ తరుపు వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ది. 15-06-2023 వతేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనియెడల శ్రీ కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయడ మైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 15-06-2023

ఇట్లు:- సర్రా నాగేశ్వరరావు

న్యాయవాది, పటమట, విజయవాడ-10

హజ్ యాత్రికుల పై రూ.80వేలు అదనపు భారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హజ్ యాత్రికుల పై రూ.83వేలు అదనపు భారం పడిందని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ మైనారిటీ అధ్యక్షుడు షేక్. హబీబ్ అన్నారు. గురువారం కుద్దుస్ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ పక్షపాతి అంటున్న జగన్మోహన్ రెడ్డి హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులకు కేంద్రం సబ్సిడీ తీసేస్తే మీరు ఆంధ్రలో ఉన్న ప్రతి ఒక్క మైనారిటీల పైన 80 వేల రూపాయల భారం పడిందన్నారు. మైనారిటీ నాయకులు గౌస్ మొహిద్దీన్ మీరు ఎం చేస్తున్నారని, దుల్హన్ పథకానికి లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చినా జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు షరతులతో కూడిన పథకం అమలుచేస్తుంటే మీరు నోరు ఎందుకు తెరవట్లేదన్నారు. ఈ కార్యకమంలో పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎండి అహకలక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు సయ్యద్ ఫయాజ్ హుస్సేన్, 53వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ తారిక్ అజీజ్, కార్యనిర్వహణ కార్యదర్శి షేక్ బడేషా, షేక్ ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

విద్యాసంవత్సరం రెండో దశ అడ్మిషన్ ప్రారంభం



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యా కమిషనర్ (ఏపీ) విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) కింద రెండో దశ అడ్మిషన్ కోసం నోటిఫికేషన్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. దీని ప్రకారం 2023-24 సంవత్సరానికి రాష్ట్రంలోని స్టేట్ సిలబస్ పాఠశాలలతో సహా అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25% సీట్ల కేటాయింపును 5 నుండి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు తప్పనిసరి చేయనున్నారు. 22/03/2023 నుండి 10/04/2023 వరకు జరిగిన మొదటి దశ అడ్మిషన్లలో, ఆన్‌లైన్ లాటరీ ద్వారా సుమారు 12000 మంది విద్యార్థులకు తమకు నచ్చిన ప్రైవేట్ పాఠశాలల్లో సీట్లను కేటాయించారు.

వీరులపాడు మండలంలో ఈదురు గాలుల బీభత్సం

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలో గురువారం ఉరుములతో, మెరుపులతో వర్షం పడింది. భారీగా ఈదురు గాలులు వీచాయి. వీరులపాడు మండలంలోని జుజ్జూరు గ్రామంలో బొడ్రాయి సెంటర్ వద్ద చెట్టు కూలిపోవడంతో ప్రధాన రహదారిపై కొంచెం సేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. అల్లూరు గ్రామంలో రైస్ మిల్ వద్ద మర్రిచెట్టు వాలిపోవడంతో కంచికచర్ల-మధిర ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగినది. కరెంటు తీగలు తెగడంతో మండలంలో అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

14న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సంగీత ప్రయాణంలో 14వ సీజన్ ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైంది. ఈనెల 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుంది. ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్‌ని తప్పక చూడండి, మీ జీతెలుగులో. ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ పంచ్లు, ముచ్చటైన ముగ్గురు జడ్జిల కామెంట్స్తో ఈ ఫినాలే ఎపిసోడ్ వినోదం పంచనుంది. ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్లో విజేత ఎవరో ప్రకటించేందుకు ప్రముఖ సంగీత దర్శకుడు మెలొడీ బ్రహ్మ మణిశర్మ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. అంతేకాదు ఈ సంగీత ప్రయాణ చివరి అంకంలో 'అన్నీ మంచి శకునములే', 'ఉగ్రం' చిత్రబృందాలు కూడా పాల్గొని కంటెస్టెంట్స్ ని ఉత్సాహపరిచాయి. ఈ ఎపిసోడ్లో కామెడీ హీరో అల్లరి నరేష్ 'ఇంకీ పింకీ పాంకీ..' పాటపాడి నవ్వులు పూయించారు. హృదయాలను హత్తుకునే పాటలతో సాగే ఈ సంగ్రామంలో నెగ్గి విజేతగా నిలిచిన సరిగమప ఛాంపియన్ షిప్ టైటిల్ విన్నర్ ను మణిశర్మ ప్రకటిస్తారు.

నాడు-నేడు...ఇదేం చిత్రం చూడూ..!

రూ.లక్షలు ఖర్చు చేసినా అందని సేవలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: 'నాడు-నేడు పథకం ద్వారా రాష్ట్రంలోని విద్యాలయాలన్నింటినీ సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది, సకల సదుపాయాలూ అందేలా చూస్తాం' ఇది పాలకులు గత కొంతకాలంగా ఇస్తున్న ప్రకటన. ఇందుకు తగినట్లుగా రూ.లక్షల్లో నిధులు మంజూరైనా ఆ స్థాయి సదుపాయాలు కొన్ని విద్యాలయాల్లో విద్యార్థులకు అందని ద్రాక్షగానే మారుతున్నాయనేది క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న నిజం. ఇదే గిరిజన విద్యాభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటైన గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో కనిపిస్తే...ఎవరు జవాబుదారీగా వ్యవహరిస్తారనే విషయం ప్రశ్నార్థకంగా మారుతోంది.

విస్సన్నపేటలో గిరిజన సంక్షేమశాఖ 2016-17 విద్యా సంవత్సరంలో బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసింది. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గిరిజన విద్యార్థులకు ఇక్కడ వసతితో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ సంకల్పం. నాడు అధికారులు విద్యాలయానికి సంబంధించిన భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఒక భవనాన్ని నిర్మించి 3,4,5 తరగతుల విద్యార్థులకు మాత్రం ప్రవేశాలు కల్పించి, విద్యాబోధన ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఇక్కడ పూర్తిస్థాయిలో విద్యార్థులకు సదుపాయాల కల్పన, విద్యాబోధనపై పాలకులు దృష్టి సారించిన సందర్భం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తాజాగా నాడు-నేడు పథకంలో భాగంగా రూ.45లక్షల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించినా, ఇవి పైపై మెరుగులకు మినహా, సదుపాయాల కల్పనకు అక్కరకు రాని దుస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

విద్యార్థులు వసతి పొందే భవనం కూలేదశకు చేరి, పెళ్లలు ఊడిపడుతున్నా ఈ భవనంలోనే వసతి పొందాల్సిన పరిస్థితి. ఇప్పటికీ విద్యార్థులు ఒకే గదిలో పగలు విద్య, రాత్రి బస ఏర్పాటు చేసుకోవలసిన దుస్థితి ఉంది. మరుగుదొడ్లు నిండిపోవటం తో మరుగు అవసరాలూ తీర్చు కోలేని దురవస్థ. తలుపులు, కిటికీలకు ఏర్పాటు చేసిన వలలు చిరిగిపోవటంతో దోమలబెడద కారణంగా పలువురు విద్యార్థులు అనారోగ్యం బారిన పడిన సందర్భాలు కొనసాగుతున్నాయి. క్రీడల్లో సత్తా చాటేందుకు ఉత్సాహవంతులైన విద్యార్థులు ఉన్నా, క్రీడాప్రాంగణం కరవయ్యింది. ప్రభుత్వం భోజనాల గదికి రూ.15లక్షలు వెచ్చించినా, అవి సద్వినియోగం కాకపోవటంతో నేలపైనే భోజన కార్యక్రమం. కడుపు నింపుకునేందుకు అవసరమైన ఆహారం అందించే సిబ్బందీ అరకొరగానే ఏర్పాటు. విద్యాలయ పర్యవేక్షణ పట్టించుకోవలసిన అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించటంతో అంతంతమాత్రపు పర్యవేక్షణే దిక్కవుతోంది.



తరగతులకు వెళ్లే రహదారిలో పేరుకుపోయిన చెత్త , పెచ్చులూడి పడుతున్న భవనంలోపలి భాగం

ఈ విషయమై జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఎం.రుక్మాంగదయ్యను వివరణ కోరగా, ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. భవనాన్ని వెంటనే మరమ్మత్తులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మౌలిక సదుపాయాల కల్పన చేకూరే దిశగా రూ.1.5లక్షలతో అంచనాలు రూపొందించామన్నారు. పర్యవేక్షణ బాధ్యతలు చూసేందుకు పూర్తిస్థాయిలో అధికారులను ఏర్పాటు చేస్తామన్నారు.

జిల్లాలో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను నూరు శాతం పూర్తి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రీ సర్వే పనుల ప్రగతిలో భాగంగా జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం, భూ హక్కు పత్రాల పంపిణీ, సర్వేరాళ్ళ నాటే ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్ అంశాలపై సీసీఎల్ఏ కార్యాలయం నుండి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ సిద్ధార్థ జైన్ గురువారం జిల్లా కలెక్టర్లు, జేసీలు, సర్వే అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 25,834 సర్వే రాళ్ళను పాతే ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొదటి విడతలో ఆరు మండలాల్లోని 14 గ్రామాల్లో సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి చేశామన్నారు. వీటిలో నందిగామ డివిజన్‌లోని జగ్గయ్యపేట మండలం షేర్‌మహమ్మద్ పేట, కంచికచర్ల మండలంలోని పరిటాల గ్రామం, తిరువూరు డివిజన్‌లో తిరువూరు మండలంలోని చిట్టేల, ఆంజనేయపురం, ముష్టికుంట్ల, వామకుంట్ల, గంపలగూడెం మండలంలోని అనుమోలులంక, గంపలగూడెం, కనుమూరు, చెన్నవరం, రాజవరం, వినగడప, తిరువూరు డివిజన్‌లో ఎ.కొండూరు మండలం మారేపల్లి గ్రామాల్లో మొదటి విడత సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. భూహక్కు పత్రాల పంపిణీలో భాగంగా జిల్లాలో 11,604 పత్రాల పంపిణీకి నేటి వరకు 10,066 భూ హక్కు పత్రాలను పంపిణీ చేశామని, వివిధ కారణాలతో ఇంకా పంపిణీ చేయాల్సిన వాటిని త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పీ.సంపత్ కుమార్, జిల్లా సర్వే అధికారి కే.సూర్యారావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

బ్రేవరీస్ హమాలీలకు దిగుమతి రేట్లు పెంచాలి

-ఈనెల 15వ తేదీ నుండి కూలి పెంచితేనే దింపుడు

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ బ్రేవరేజెస్ కార్పొరేషన్ ఐఎంఎఫ్ఎల్ గోడౌన్లలో లిక్కర్ ఎగుమతి దిగుమతి చేయు హమాలీ కార్మికులకు దిగుమతి కూలిరెట్ల కాలపరిమితి ముగిసి రెండు మాసాలు గడుస్తున్నా అధికారులు డిస్టలరీస్ కంపెనీ యజమాన్యాలు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సమస్యలతో కూడిన డిమాండ్ నోటీస్‌ను కార్పొరేషన్ ఎండి వాసుదేవ రెడ్డికి, ఓఎస్‌డి వేణుగోపాల్‌కి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీ నాటికి గత అగ్రిమెంటు పూర్తయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. లిక్కర్ మోసే హమాలీలకు ఈ కూలి రేట్లు పెరగనందున జీవన ప్రమాణాలు పడిపోయి బతుకు భారంగా మారిందన్నారు. ఒక వైపున అధిక ధరలు వంట గ్యాస్ పెంపు పెట్రోల్ డీజిల్ పెంపు కరెంటు చార్జీలు, ఇంటి పన్ను చెత్త పన్ను బస్సు చార్జీలు మొదలుకొని పెరిగి అల్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం, కంపెనీ స్పందించి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ లోపు చర్చలు జరపకపోయినట్లయితే 16వ తేదీ నుండి ఒక బాక్స్ కు తొమ్మిది రూపాయలు ఇస్తేనే దిగుమతి చేస్తామన్నారు. ఈ విషయాన్ని యజమానులు ప్రభుత్వం గుర్తించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సుబ్బారెడ్డి మధు, ఏఐటీయూసీ హమాలీ యూనియన్ నాయకులు హర్షవర్ధన్, రవీంద్ర, దాసు తదితరులు పాల్గొన్నారు

మహిళలపై లైంగిక దాడులు చేసిన వారిని ఉపేక్షించరాదు

విశాలాంధ్ర-విజయవాడ : మహిళలపై లైంగిక దాడులు చేసిన వారిని ఉపేక్షించకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఢిల్లీలో రెజ్లింగ్ మహిళా క్రీడాకారులపై ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిరచాయి. ఈ సందర్భంగా గురువారం ఎస్ఆర్ఆర్ కాలేజీ దగ్గర లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎస్.ఎఫ్.ఐ.డబ్ల్యు, ఐద్వా, పి.ఓ.డబ్ల్యు మహిళా సంఘాలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ జాతీయ క్రీడాకారులపైనే లైంగిక దాడులు జరుగుతుంటే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని, మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కలుగచేసుకొని చర్యలు తీసుకోవాలని చెప్పినప్పటికిని, ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోమ్‌మంత్రి అమిత్‌షా'లు స్పందించి బ్రిజ్ భూషణ్‌ను ఎంపి పదవి నుండి తొలగించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ నెల 21లోపు లక్ష సంతకాల సేకరణ చేసి రాష్ట్రపతికి,ప్రధానమంత్రికి, అన్ని జిల్లాల కలెక్టర్‌లకు అందజేస్తామని తెలిపారు. ఢిల్లీలోని జంతరు మంతరు వద్ద అన్ని మహిళా సంఘాలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఎంపిపై ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు తాము నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. . ఐద్వా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర నాయకులు పద్మ మాట్లాడుతూ రెజ్లింగ్ మహిళా క్రీడాకారులపై లైంగిక దాడులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని మహిళా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెజ్లింగ్ మహిళా క్రీడాకారులపై లైంగిక దాడులకు పాల్పడిన ఎంపి బ్రిజ్‌భూషణ్ పై తగు చర్యలు తీసుకొని మహిళా క్రీడాకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష సంతకాల కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు, స్థానికుల నుంచి విశేషణ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎఐటియూసీ రాష్ట్ర నాయకులు కె.శైలజ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు నగర అధ్యక్షులు ఓర్సు భారతి, మహిళా సమాఖ్య నగర నాయకురాలుబి.శాంత, ఎఐవైఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, ఎస్.కె.ఆలీ, లంకే సాయి, ఎం.డి.ఇక్బాల్, ఐద్వా నాయకులు ఆశ, షకీలా, స్థానిక మహిళా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీటీపీస్ కాల్వలో బాలిక మృతదేహం లభ్యం

ఇద్దరూ మరణించడంతో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: అమ్మా..ఆడుకుని వస్తామని వెళ్లిన ఇద్దరు వెళ్లిన అన్నాచెల్లలు మృతిచెందిన ఘటన తెలిసిందే. బుధవారం బాలుడు కార్తీకేయ (11) మృతదేహం దొరక, గురువారం బాలిక సహాస్ర(5) మృతదేహం ఇబ్రహీంపట్నం ఎన్టీపీఎస్ కెనాల్‌లో లభ్యమైంది. ఇద్దరు పిల్లలు కెనాల్‌లో పడి మృత్యువతపడ్డారు. పిల్లలు మృతి చెందటంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. గొల్లపూడి పాత పోస్ట్ ఆఫీసు వద్దకు చెందిన పీ.శ్రీనివాసరావుకు వీఎంసీలో ఉద్యోగి. ఇతనికి ఇద్దరు సంతానం. కార్తీకేయ(11) జేడీప్రహెచ్ఎస్ స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్నాడు. సహాస్ర(7) రెండవ తరగతి చదువుతోంది. వీరిద్దరు ఈనెల 9వతేదీన సాయంత్రం అడుకుంటామని తల్లికి చెప్పి ఇంట్లో నుండి బయటకు వెళ్లారు. రాత్రంతా వెతికినా ఫలితం దక్కలేదు. ఉదయం అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌కు వీధి చివరి ఉన్న వీటీపీఎస్ కెనాల్ వద్ద చిన్నారుల చెప్పుల గుర్తించారు. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగం ప్రవేశం చేసి చిన్నారులు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం సమయంలో ఇబ్రహీపట్నం వీటీపీఎస్ కూలింగ్ కెనాల్ కాలువ వద్ద సహాస్ర మృతదేహాన్ని కూడా బయటకు తీశారు. పోస్ట్‌మార్టం అనంతరం చిన్నారుల మృతదేహాలను తల్లిదండ్రులకు అప్పగించారు. ఉన్న ఇద్దరు పిల్లలు మరణిచడంతో తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు.

ఐదు వేల కోసం ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఐదు వేలు ఇవ్వలేదని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పటమటకు చెందిన బీ.విష్ణువర్ధన్(29), లీలాకు ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. విష్ణువర్ధన్ బీటెక్ పూర్తి చేసి ఇంటి వద్ద ఖాళీగా ఉన్నాడు. భార్య డిజైనర్‌గా పనిచేస్తుంది. ఈనెల 10వతేదీ అర్ధరాత్రి మద్యం మత్తులో విష్ణు భార్యకు ఫోన్ రిపేర్ కోసం రూ.5వేలు అడిగాడు. ఈవిషయంలో భార్యభర్తలకు చిన్నపాటి గోడవ జరిగింది. దీంతో ఇంటి పై ఉన్న పెంట్ హౌస్‌లో వెళ్లిపడుతున్నాడు.ఎంతసేప్పటికి కిందకు రావడంతో లేదని పైకి వెళ్లి చూడగా ఫ్యానుకు ఉరేసుకుని వెళలాడుతున్నాడు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12న నిర్వ హిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే బాల శంకర్రావు తెలిపారు. కంచికచర్ల మండల పరిషత్ సమావేశ హాల్లో ఎంపీపీ షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం 10 గంటలకు జరుగు తుందని, ఎంపీటీసీ లందరూ సమావేశానికి హాజరు కావాలనీ ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు. అధికా రులు ముందస్తు సమావేశం లేకుండా సమావేశానికి హాజరుకాని యెడల, గైర్హాజరుపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరుగుచున్నందున అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సుందరరావు లేని లోటు తీరనిది

విశాలాంధ్ర-తిరువూరు: ఉపాధ్యయ సమస్యల పరిష్కారానికి విశేషకృషి చేసిన యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ కృష్ణ సుందరరావు లేని లోటు తీర్చలేనిదని ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్ అన్నారు. స్థానిక యూటీఎఫ్ భవన్లో గురువారం కృష్ణ సుందరరావు సంతాపసభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. యూటీఎఫ్ స్థానిక జిల్లా నాయకులు ముత్తయ్య, భరతకుమారి, వినయ్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ కేవైసీకి గడువు పెంచాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశంలో సంఘ కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు మాట్లాడు తూ ప్రభుత్వ పెన్షనర్సు ఈ కేవైసీ పూర్తి చేయుటకు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఈ కేవైసీ పూర్తి చేయుటకు ఈనెల పదో తేదిని ఆఖరు తేదిగా ప్రకటించింది. దీనితో పెన్షనర్స్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతు న్నారు .ఫ్యామిలిపెన్షనర్స్ , ఈ కేవైసీ చేయడం తెలియక, చేయకపోతే పెన్షన్ నిలిపివేస్తారని వృద్ధాప్యంలో యస్ టి ఓ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడు తున్నారు గడువు ముగిసినప్పటికి చాలా మంది పెన్షనర్సు ఇ కె వైసి పూర్తి చేయనందున గడువును ఈనెలాఖరు వరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సంఘ ట్రెజరర్ చలసాని నాగేశ్వరరావు, పెద్దినీడి కోటేశ్వరరావు, సిహెచ్ స్వర్ణలత, బి వి సర్వేశ్వర రావు, బి క్రిష్ణమూర్తి, షేక్ జానిమియా, పాల్గొన్నారు.

రోగులకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ : బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణ బాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రభుత్వ టీచింగ్ ఆస్పత్రుల పరిపాలనా విభాగానికి చెందిన అధికారులకు విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం ముగింపు కార్యక్రమానికి ఎం.టి.కృష్ణబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపరింటెండెంట్లు, మెడికల్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించవచ్చన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో బయోమెట్రిక్ హాజరును దుర్వి నియోగం కాకుండా చూడాలని ప్రతి ఉద్యోగీ నిర్ణీత సమయానికి ఆస్పత్రిలో ఉండాలని సూచించారు. సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు తరచూ ఆస్పత్రులను తనిఖీ చేయడం వల్ల మంచి సత్ఫలితాలు ఉంటాయన్నారు. పారిశుద్ధ్యం, సెక్యూరిటీ వంటి ఆస్పత్రి నిర్వహణ పనులను పర్యవేక్షించేందుకు విశ్రాంత అధికారులను నియమించేలా ప్రభుత్వానికి ప్రతిపాదన చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. ప్రస్తుతానికి అసిస్టెంట్ డైరెక్టర్లు బాధ్యతగా వాటి అమలును పర్యవేక్షించాలన్నారు. వైద్య సిబ్బంది నియామకాలు, వైద్య సేవలకు సంబంధించిన వ్యవస్థలన్నీ సక్రమంగా ఉండేలా సూపరింటెండెంట్లు, మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. అడ్మినిస్ట్రేషన్ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని, సమస్యలను పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

48వేలకు పైగా వైద్యసిబ్బంది నియామకం:

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 48 వేల మందికిపైగా వైద్య సిబ్బందిని నియమించిందని..ఆస్పత్రుల్లో శాంక్షన్ అయిన ఏ ఒక్క పోస్టు ఖాళీగా ఉండకూడదన్నారు. ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నా, చెడ్డపేరు రావాలన్నా ప్రభుత్వ వైద్యసిబ్బంది చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రస్తుతానికి చాలా ప్రభుత్వాస్పత్రుల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ రాస్తున్నారని దానిని మధ్యాహ్నం 2 గంటల వరకు పొడిగించాలని..అలాగే వైద్యులు కూడా సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రోగుల సంతృప్తిని అంచనా వేసి వైద్య సేవలను మెరుగు పరచాలని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఆస్పత్రుల నుంచి తిరిగి వెళ్లేటప్పుడు వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేయాలన్నారు. ఉదయం ఓపీకి వచ్చినవారు పరీక్షలు చేయించుకుని ఆయా టెస్టుల అయ్యాక వాటిని మళ్లీ డాక్టర్ కు చూపించి తగిన మందులు తీసుకునే వెళ్లే పరిస్థితులు ఉండాలన్నారు.

ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధుల విడుదల:

ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా త్వరితగతిన ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులను క్లియర్ చేస్తున్నామన్నారు. సూపరింటెండెంట్లు, మెడికల్ కళాశాలల ప్రిన్సిపాళ్లు కూడా పెండింగ్ బిల్లులపై బాధ్యతగా ఉండాలని, అసలు ఎన్ని బిల్లులు చేస్తున్నామో, ఎన్ని పెండింగ్ ఉన్నాయి, ఎందుకు ఆగుతున్నాయో అన్న అంశాలపై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో పారా మెడికల్ సిబ్బంది నియామకం జరిగేలా చూసుకోవాలన్నారు. అత్యవసర పనుల విషయంలో ప్రతిపాదనల మేరకు పెద్ద ఇనిస్టిట్యూషన్లకు రూ.3 కోట్లు, చిన్న ఇనిస్టిట్యూషన్లకు రూ.2 కోట్లు తక్షణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కింది స్థాయి నుంచి హెల్త్ కేర్‌ను రాష్ట్ర ప్రభుత్వం పటిష్టం చేస్తోందని, ఇందులోభాగంగా విలేజ్ హెల్త్ కేర్ నుంచి టెర్షియరీ కేర్ వరకు పూర్తి స్థాయిలో బలోపేతం చేశారన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తున్నారని వీటిలో 5 మెడికల్ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు కూడా ప్రారంభం కాబోతున్నాయన్నారు. క్యాన్సర్ బాధితులకు సైతం రాష్ట్రంలోనే కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎం.టి.కృష్ణబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఈ విభాగ ముఖ్య అధికారులు, రాష్ట్ర వ్యాప్తంగా టీచింగ్ ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, సీఎస్ ఆర్ ఎంవోలు, ఏడీలు, అడ్మినిస్ట్రేటర్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, ఏడీలు పాల్గొన్నారు.

నర్సులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ప్రపంచ ఆరోగ్యానికి అతిపెద్ద ముప్పు శ్రామిక శక్తి కొరత అని, నర్సింగ్ లో పెట్టుబడులు పెట్టడం, నర్సుల రక్షణ, భద్రతా పై చర్యలు తీసుకోవాలని ఇంటర్నేషనల్ కౌన్సిల్ డిమాండ్ చేస్తోందని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షు రాలు అసోసియేషన్ అధ్యక్షురాలు మంజులా దేవి అన్నారు. నర్సులకు ఉద్యోగ భద్రత లేదని, రోజూ ఎన్నడో ఒక దగ్గర అన్నివిధాలా అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె మీడియాతో మాట్లాడారు. కాంట్రాక్టు నర్సులను వెంటనే క్రమబద్దీకరించాలని, కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు అసోసియేషన్ అధ్యక్షురాలు మంజులా దేవి కోరారు. ఏపీ వివిపిలో నర్సింగ్ సిబ్బంది 2017లో బదిలీలు జరిగాయని, అది పురస్కరించుకొని ఇప్పుడు కూడా సాధారణ బదిలీలు చేయాలని కోరారు.

సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక పాత పేట గడ్డ మీద వున్న 9వ సచివాలయంను మరియు సీతారాం పురం లోని 6 వ సచివాలయంను మునిసిపల్ కమీషనర్ సోమేశ్వర్రావు ఆకస్మిక తనిఖీ చేసారు.9 వ సచివాలయం లో హెల్త్ కార్యదర్శి ఒక్కరు, సీతారామపురం 6వ సచివాలయం నందు ఎడ్యుకేషన్ కార్యదర్శి ఒకరు మాత్రమే ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆయా సచివాలయములలో ఉన్న కార్యదర్శులను విధుల నుండి నిలుపుదల చేయుటకు చర్యలు తీసుకోబడునని హెచ్చరిం చారు. సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు కూడా భాధ్యతగా, సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా పురపాలక సంఘ పరిధిలోని నెహ్రూ చౌక్ అభివృద్ధి పరుచుటలో భాగంగా ఐ లవ్ జగ్గయ్యపేట మరియు ఇతర లైటింగ్, బ్యూటిఫికేషన్ ఏర్పాటు చేసినందున, నెహ్రూ చౌక్ చుట్టూ ఏ విధమైన పండ్లు, టిఫిన్ దుకాణాలు ఏర్పాటు చేసుకోరాదని, అట్లు ఏర్పరుచుకున్న యెడల సదరు తోపుడు బండ్లు వగైరాలు పోలీసు వారిచే స్వాధీన పరుచుకొనబడునని హెచ్చరిం చారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT VIJAYAWADA.

Arbitration Claim Petition No.253/2022.

Between:

MARGADARSI CHIT FUND PVT. LIMITED, Rep.by it's Sr.Manager cum Foreman, Labbipet Branch, Vijayawada-10. **- Disputant.**

and

MR.P.RAMA KRISHNA & OTHERS **- Opponents.**

OPPONENT NO.2 : MRS.CHINTAPALLI SUMANGALI GNANA PRASUNAMBA, W/o.A.Mohana Rao, Secondary Brade Teacher K R.C.M Elementary School Pezzonipet, Vijayawada.

Please take notice that the above Dispute filed by the Disputant for recovery of **Rs.2,83,180/-** with subsequent interest coste stc posted to **19.05.2023** for your appearance In Case of your failure to appear before the Hon 'ble Deputy Registrar of Chits / Arbitrator D.No.56--6-7A, Maruthi Colony, Opp:Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijayawada-10 **at 10.00 A.M.on 19.05.2023** either in person or through an advocate, failing which the matter will be decided exparte

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
VIJAYAWADA. ADVOCATE
28.04.2023. FOR DISPUTANT

BEFORE THE HOW 'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT VIJAYAWADA.

I.A.No. 107/2022.

Arbitration Claim Petition No. 90/2022.

Between:

MARGADARSI CHIT FUND PVT.LIMITED, Rep.by it's Sr.Manager cum Foreman, Labbipet Branch Vijayawada-10. **- Petitioner/ Disputant.**

and

MR.V.NAVEEN KUMAR & OTHERS **- Respondents/ Opponents,**

RESPONDENT NO.1/OPPONENT NO.6
MR.VEGIREDDY DURGA PRASAD, S/o.V.Venkata Rao, M/s.M.C.S.R.Akash Block No. 4. 1st Floor Lotus Land Mark Kedareswarapet, Vijayawada-10.

Please take notice that the above Petition filed by the Petitioner/ Disputant for attachment of Immovable property against Opponent No.6 before judgement is posted to **19.05.2023** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp:Priya Children Vijayawada-10 **at 10.00 A.M.** Hospital, Pantakaluva Road, Patama ta **19.05.2023** either in person or through an advocate, Failing which the matter will be decided exparte

(By order of the Hon 'ble Deputy Registrar of Chite / Arbitrator)

SUNKARA RAJENDRA PRASAD
VIJAYAWADA. ADVOCATE
28.04.2023. FOR DISPUTANT

ప్రకటన

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా

ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.203/2022

బిట్వీన్ :

యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రై లిమిటెడ్, ఏలూరు రోడ్డు బ్రాంచి రిప్రజెంటెడ్ బై డివిజనల్/ సీనియర్ మేనేజర్/ జి.పి.ఎ.హోల్డర్ - డిస్‌ప్యూటెంట్

మరియు

G.L.V.Parasad Babu & 3 అదర్స్ - అపోనెంట్స్

Opp-1 : Bandaru Rama Ramesh Babu, S/o. Rama Rao, Hindu, Male, Aged about 47 years, Occupation : Employee, Designation: Dy Traing Officer, Emp Code: 0402640, Govt of A.P.Dept of Emplcyement & Training Vijayawada, Residence of D.No:16B, 4-4, Raninagar, Tangellamudi, Eluru.

మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్‌ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ. **3,58,975/-** దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకుగాను **ది.19-05-2023**వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆదేశించియున్నారు. కావున ఇందుమూలముగా తెలియచేయు నది ఏమనగా **ది.19-05-2023**తేదీన మీరు స్వయంగా గానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బి ట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఎ, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ నందు **ది.19-05-2023** ఉదయం **10.30** ని॥లకు హాజరు అయి తమ అక్షేపణలు తెలిపు చేసుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేదీ : 19-05-2023, ఉదయం గం॥10.30ని॥లు

(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)
యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రై లిమిటెడ్
లీగల్ మేనేజర్/ జి.పి.ఎ.హోల్డర్

ప్రకటన

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా

ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.315/2021

బిట్వీన్ :

యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, పటమట బ్రాంచి రిప్రజెంటెడ్ బై లీగల్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్‌ప్యూటెంట్

మరియు

T. Siva Nagaraju & 3 అదర్స్ - అపోనెంట్స్

Opp-1 : T. Siva Nagaraju, S/o. Radha Krishna, Hindu, Male, Aged about 48 years, Occupation : Business, Residence of D.No: 4-359, Fno : FF2, Vigneswara Avenue, Kanuru, Vijayawada.

మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్‌ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ. **89,916/-** దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకుగాను **ది.19-05-2023**వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆదేశించియున్నారు. కావున ఇందు మూల ముగా తెలియజే యునది ఏమనగా **ది.19-05-2023**తేదీన మీరు స్వయంగా గానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఎ, ప్రియా చిల్డ్రన్ హాస్పటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతి కాలనీ, పటమట, విజయవాడ నందు **ది.19-05-2023** ఉదయం **10.30** ని॥లకు హాజరు అయి తమ అక్షేపణలు తెలియ చేసుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేదీ : 19-05-2023, ఉదయం గం॥10.30ని॥లు

(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)
యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రై లిమిటెడ్
లీగల్ మేనేజర్/ జి.పి.ఎ.హోల్డర్